

# బహుముఖ ప్రజ్ఞ!

... కడవేర్గు రాజశేఖర్

సుందర్‌లాల్ బహుగుణ.. చిప్కో ఉద్యమం
హిమాలయాల్ని బతికించింది.
కేసీఆర్.. హరితహారం
తెలంగాణకు మణిహారమైంది.

నెల్సన్ మండేలా.. దక్షిణాఫ్రికా నల్లజాతికి
బానిసత్వం నుంచి విముక్తి ప్రసాదించారు.
కేసీఆర్.. తెలంగాణ గడ్డకు పరాయి పాలన నుంచి
స్వేచ్ఛను సాధించారు.

రాజేంద్రసింగ్.. థార్ ఎడారిలో
జలగీతం వినిపించారు.
కేసీఆర్.. కరువు తెలంగాణలో
చెరువులకు జీవకళ తెచ్చారు.

కాటన్ దొర.. ఒక ఆనకట్టతో ఆంధ్రరాష్ట్రంలోని
రెండు జిల్లాలను అన్నపూర్ణగా మార్చారు.
కేసీఆర్.. అనేక ప్రాజెక్టులతో మొత్తం తెలంగాణ
రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు.

నార్మన్ బోర్లాగ్.. కొత్తరకం వంగడాలను
సేద్యానికి నైవేద్యంగా సమర్పించారు.
కేసీఆర్.. వ్యవసాయాన్ని ఓ పండుగలా మార్చి
రైతును రారాజు చేశారు.
‘రైతుబంధు’ ప్రకటించి అన్నదాతకు
ఆత్మబంధువుగా మారారు.

ఎవరో ఒకరు.. ఎప్పుడో ఒకప్పుడు.. ఏదో ఓ ప్రాంతంలో
జీవితాల్ని మార్చిన గాథలు, మట్టిని బంగారంలా తీర్చిన
కథలు, నీటికి నడక నేర్పిన ఉదంతాలు..
వినే ఉంటాం. చదివే ఉంటాం.
కానీ, ఒక వ్యక్తి.. ఒకే ఒక్క వ్యక్తి..
సకల వ్యక్తిత్వాల సారమై నిలిస్తే.. అది కేసీఆర్!

ఏదో ఓ దేశంలో, ఏదో ఓ ప్రాంతంలో వివక్షను
ప్రశ్నిస్తూ ఒక పోరాటం, వెనుకబాటుతనాన్ని
నిలదీస్తూ ఒక ఉద్యమం, పర్యావరణ పరిరక్షణకు
ఒక దీక్ష.. జరిగే ఉంటాయి. జరుగుతూనే ఉంటాయి.
పెత్తందార్ల మెడలు వంచుతూనే ఉంటాయి.
కానీ, ఒకే గడ్డ మీద.. అనేక ఉద్యమాలకు రూపమిస్తే..
అతను కేసీఆర్!